శ్యామ్ మాదిగ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-కందుకూరు: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జాతి కోసం జరిగే పోరాటంలో తన వంతు పాత్ర పోషించి,వర్గీకరణ ఫలాలను జాతికి అందించడంలో కందుకూరు నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, మొదటి తరం ఉద్యమ నాయకుడు సూరపోగు శ్యామ్ మాదిగ మరణించడం మనకందరికీ తెలిసిందే. వారి మరణం మాదిగ జాతికి,మన అందరికీ తీరని లోటని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారి అకాల మరణాన్ని జర్నించుకోలేకపోతున్నాం. వారి కుటుంబాన్ని గురువారం మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ

కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 1, ఆగస్టు -2025 4 పేజీలు

నేడు జాతీయ స్థాయి కంపెనీలతో
ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా :మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మెట్టప్రాంత యువత ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆగస్టు1వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలోమెగా జాబ్‌మేళాను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు,అధికారులు పాల్గొననున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో రెండురోజుల పాటు జరగనున్న ఈ జాబ్‌మేళాలో తొలిరోజు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, రెండోరోజు అభ్యర్థుల అర్హతల మేరకు స్పాట్‌లో నియామకపత్రాలను ఆయా కంపెనీలు అందజేస్తాయి. సుమారు వంద వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొననున్నాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా జాబ్‌మేళాకు హాజరవుతున్నాయి. ఇప్పటికే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు ఆర్డీవో పావని, అధికారులు ఆత్మకూరు సమీపంలోని ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యను పూర్తి చేసుకుని ఖాళీగా ఉన్న అభ్యర్థుల జాబితాను తయారుచేసి వారందరూ జాబ్‌మేళాకు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా జాబ్‌మేళాకు హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. జాబ్‌మేళా ఏర్పాట్లపై పలుసార్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో సమీక్షలు నిర్వహించిఏర్పాట్లను పూర్తిచేసే లా దిశానిర్దేశం చేశారు.జాబ్ మేళాకు హాజరయ్యే వారికి రవాణా సౌకర్యాలతో పాటుఅన్ని సదుపాయాలు సమకూర్చారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గమే కాకుండా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

నెల్లూరులో జగన్ పర్యటన..
ఆద్యంతం ఉత్కంఠభరితం

ఆంక్షలు ఉల్లంఘించి జన సమీకరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వైకాపా అధినేత జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు పోలీసుల ఆంక్షలు ఉల్లంఘించారు. హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్న జగన్ నేరుగా సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జైల్లోకి ముగ్గురుకి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. కాకాణితో ములాఖత్ ముగిసిన తరువాత నెల్లూరు నగరంలోని మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి బయల్దేరారు. నెల్లూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి బైఠాయించారు. కార్యకర్తలను పోలీసులు అనుమతించట్లేదని ఆందోళనకు దిగారు. జగన్ పర్యటనకు పోలీసు ఆంక్షలు ఉన్నా.. నిబంధనలకు విరుద్ధంగా జన సమీకరణ చేశారు.

2 లో

గిరిజన మహిళలు అంటే చులకనా ఎస్ఐ సారూ.!
జెఏసి నాయకుల సూటి ప్రశ్న...ఎస్ఐ అత్యుత్సాహం ఉద్యమానికి ఊపిరి

విశాలాంధ్ర – ఉలవపాడు : కరేడు ఉద్యమానికి అడ్డుకట్ట వేయాలని ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజన మహిళలను వారి కుటుంబ గొడవలను రాజకీయ ప్రోత్బలంతో తప్పుడు కేసులు బనాయించి ఏదో విజయం సాధించామనుకోవడం సరికాదని కరేడు రైతుల ఉద్యమ పోరాట జె ఏ సి నాయకులు మండిపడ్డారు. ఇటీవల గత నాలుగు రోజుల క్రితం గిరిజన మహిళలపై ఉలవపాడు పోలీసులు అత్యుత్సాహం తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన సంగతి అందరికీ తెలిసిందే అయితే గిరిజన మహిళలు గురువారం జైలు నుండి విడుదలై రావడం జరిగింది. దాంతో కరేడు రైతులు, గ్రామస్తులు అందరూ విడుదలైన గిరిజన మహిళలను ఊరేగింపుగా కరేడు ర్యాంపు నుండి రామకృష్ణాపురం వరకు ర్యాలీగా తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంట్లోని చిన్న గొడవనుఅటెంటుమర్డర్ కేసుగా చిత్రీకరించిఎస్ఐ కేసునమోదు చేసి హుటాహుటిన రిమాండ్ కు పంపిస్తే కరేడు ఉద్యమం చిన్నాభిన్నమవుతుందని ఉద్దేశపూర్వకంగా రాజకీయ నాయకుల ప్రశంసలు పొందేందుకు పోలీసులు ఆడుతున్న డ్రామాకు ఎవరు భయపడేది లేదని అన్నారు. ఉద్యమాన్ని ఎంత అనగదొక్కాలని చూస్తే ఉద్యమం మరింత ఎక్కువ రూపుదాలుస్తుందని వారు హెచ్చరించారు. దేశానికి వెన్నుముక లాంటి రైతులను పోలీసుల సహాయంతో అధికార పార్టీ నాయకులు ఇబ్బందులకు

2

ఎకరాకు 20 లక్షలు... ఇంటికో ఉద్యోగం
కరేడు రైతుల కోసం మెరుగైన ప్యాకేజీ
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో కొత్త పరిశ్రమల రాకతో అభివృద్ధి వేగం పుంజుకోబోతుందని, ప్రజలందరికీ మేలు చేసే అలాంటి అభివృద్ధిని అందరూ స్వాగతించాలి తప్ప అడ్డుపడవద్దని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. కరేడు రైతులకు చిన్న ఇబ్బంది కూడా జరగకుండా చూసుకుంటానని స్పష్టం చేశారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు అయితే 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. కంపెనీ కోసం మొదట్లో 8500 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం

2

గిరిజన మహిళలు అంటే చులకనా ఎస్ఐ సారూ.!

(మొదటి పేజీ తరువాయి)
గురి చేయటం మంచి పద్ధతి కాదని వారు అన్నారు. అన్నం పెట్టే రైతును ఏడిపిస్తే దేశానికే చేటని హితవు పలికారు. అసత్య ప్రచారాలతో రైతులలో ఆందోళనలు సృష్టించి ఉద్యమాన్ని చిన్నాభిన్నం చేయాలని చేస్తూ ఉద్యమాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఎవరు ఆందోళన గురి కాకుండా ఐక్యమత్యం గా ఉంటే విజయం సాధిస్తామని వారు పేర్కొన్నారు. రైతుల జోలికొస్తే ప్రభుత్వాలే కూలిపోయిన చరిత్ర ఉందని దానిని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం నాయకులు ప్రవర్తించాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిరియం శ్రీనివాసులు,రమణారెడ్డి,సీపీఐ కందుకూరు నియోజక వర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు,ఏ ఐ వై ఫ్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 20 లక్షలు... ఇంటికో ఉద్యోగం

(మొదటి పేజీ తరువాయి)
భావించినా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కేవలం 4800 ఎకరాలు మాత్రమే తీసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువపై ఎకరాకు రెండున్నర రెట్లు మాత్రమే అంటే ఎకరాకు 12.5 లక్షలు వాస్తవంగా లభిస్తుందని చెప్పారు. అయితే కరేడు రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో నష్ట పరిహారం 20 లక్షలకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుకు ఇండోసోల్ కంపెనీ కూడా ఒప్పుకుందని, నష్టపరిహారం పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, తమ భూములు ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారని అన్నారు. భూమి ఇచ్చిన ప్రతి రైతు ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా కలెక్టర్ అంగీకరించారని తెలిపారు.రాబోయే రోజుల్లో కరేడు ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు.సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమం కోసం ప్రజల మధ్యకు వెళ్ళినప్పుడు వారి మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయగా, ఆ డబ్బులు అందుకున్న తల్లులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆగస్టు 2వ తేదీన దర్శిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ నిధులు కూడా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. గత ఐదేళ్లలో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నెల్లూరు ఎందుకు వచ్చారు ప్రజలకు సమాధానం చెప్పాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మైనింగ్ పేరుతో కోట్లు కొల్లగొట్టిన కాకాని గోవర్ధన్ రెడ్డి, మహిళలపై నోరు పారేసుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి లాంటి వ్యక్తులను పరామర్శించి, సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో తెలియడం లేదన్నారు. పరామర్శల పేరుతో వైసిపి గ్యాంగ్ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తోందని, అధికారుల పట్ల అవమానకరంగా వ్యవహరి స్తున్నారని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరక్కుండా ముఖ్యమంత్రి గట్టి చర్యలు తీసు కోవాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గడచిన ఏడాది కాలంలో కందుకూరు నియో జవర్గానికి అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. సుమారు 410 మందికి మూడున్నర కోట్ల రూపాయల చెక్కులు అందించామని, వారంతా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో గురువారం రోజు స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ఇన్చార్జి ఎంపీడీవో యం. భవాని, తడి చెత్త, పొడిచెత్త పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో. జీవీ రమేష్ బాబు. పంచాయితీ సెక్రెటరీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో జగన్ పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)
వేదాయపాలెం, కరెంట్ ఆఫీస్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో భారీగా గుమికూడారు. అనంతపురం జిల్లా రాప్తాడు, ప్రకాశం జిల్లా పొదిలి, పల్నాడు జిల్లా రెంటపాళ్ల, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనల్లో వైకాపా శ్రేణులు ఆంక్షలను ధిక్కరించిన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. జగన్ పర్యటనకు ఇన్ఛార్జి ఎస్పీ దామోదర్ ఆంక్షలతో కూడిన అనుమతినిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెలిప్యాడ్ వద్ద 10 మంది, జైలు దగ్గర ములాఖత్‌కు ముగ్గురు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి దగ్గర 100 మందికి మించి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అయినా... కార్యాకర్తలను భారీగా తరలించేందుకు వైకాపా నేతలు విశ్వప్రయత్నం చేశారు. ఎక్కడికక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించి కార్యకర్తలను నిలువరించారు. నిబంధనల్ని ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టారు. నెల్లూరులో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు, నగరంలోనే ఉన్న ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతునా పర్యటనపై ఎందుకిన్ని విధాలుగా ఆంక్షలు?నా పార్టీ వారిని నేను కలవడం తప్పా? నేరమా?వేల సంఖ్యలో పోలీసులు. ఎక్కడిక్కడ బారికేడ్లు నడిచిరాకుండా అడ్డంకులు.రోడ్లూతవ్వేశారు.ఇంత అధ్వాన్న పరిస్థితి ఎక్కడా ఉండబోదుఒక్క చంద్రబాబునాయుడి ప్రభుత్వంలో తప్ప గతంలో ఎప్పుడు లేదు.అసలు నన్ను చూసి ఎందుకంత భయపడు తున్నారు?అనిప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన జగన్.చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర ప్రజావ్యతిరేకతచంద్రబాబు తన పాలన చూసి తానే భయపడుతున్నాడుఅందుకే ఎవరూ ప్రశ్నించకూడదని అనుకుంటున్నాడుఆదిశలోనే ప్రశ్నించే గొంతులునొక్కుతున్నారు.ఈ చర్యలన్నీ ఆ విషయాలనే స్పష్టంగా చూపుతున్నాయితేల్చి చెప్పినజగన్.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై14కేసులుఒక దాంట్లో బెయిల్ వస్తే మరో కేసు పెడుతున్నారుఅడ్డగోలుగా కేసుల నమోదు. అంతా అన్యాయంప్రజాస్వామ్యంలోరాజకీయంగా స్టేట్‌మెంట్స్ కామన్ఎవరైనా అనుచితంగా మాట్లాడారనుకుంటే ఖండించవచ్చుకానీ ఏకంగా ఇంటిపై దాడి చేసి విధ్వంసం సృష్టిస్తారా?నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి హేయంఇల్లంతా విధ్వంసం. కారునూబోల్తాకొట్టించారు.ఏకంగా 80 మంది కర్రలు, రాడ్లతో ఇంటిపై పడ్డారు ప్రసన్న అప్పుడు ఇంట్లో ఉండి ఉంటే చంపేసే వాళ్ళురాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలునాటుతున్నారు.అవే రేపు వృక్షాలవుతాయని హెచ్చరించారు.

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సత్కారం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి: మండలంలోని పర్ల కొండ గ్రామంలో ఎంపియుపి స్కూల్ ఉపాధ్యాయుడు కొల్లపనేని శ్రీనివాసుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలువాయు ఎంఈఓ2 శేషగిరి బాబు మాట్లాడుతూ 36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల విద్యాభ్యాసానికి కృషి చేశాడని , విద్యార్థుల తల్లిదండ్రుల మండలను పొందాడని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా శ్రీనివాసులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళి, మాజీ ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జీవి మురళికృష్ణ, నాప నాగరాజు, పర్ల కొండ గ్రామ సర్పంచ్ కేశవులు తదితరులు పాల్గొన్నారు .

గౌరవ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : ఉదయగిరి

IA.No.232/2025
0S..No. 62/2023
కూచి నవీన్ నూతన్ @ నవీన్
పిటిషనర్ / వాది
కలవకూరి వెంకట్రావు మరియు 2 ఇతరులు
- రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పబ్లిక్ నోటీసు

పై కేసులో ప్రతివాది (D3) అయిన పట్టాభి ప్రభాకరరావు S/o దానం గారు మరణించినందున ఆయన వారసులు ఎవరైనా వున్నచో వారి కొరకు వాది పై I.A ని దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషనుపై తేది. 18. 08. 2025న వాయిదా వున్నది. ఆరోజు ఉదయం 10-30 గం॥లకు సదరు వారసులు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల కేసు పరోక్షమున తీర్మానించ బడును.

కల్లూరు తిరుపతయ్య
అడ్వొకేటు, ఉదయగిరి

ఘనంగా గంగపట్నం కృష్ణజ్యోతి పదవీ విరమణ మహోత్సవం

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైన బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో లైబ్రరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంగపట్నం కృష్ణజ్యోతి పదవి విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలీ సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ జి.పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జ్యోతి 26 సంవత్సరాలు తమ సర్వీసును పూర్తిచేసుకుని పదవి నుండి విరమణ చేశారన్నారు. ఆమె చేసిన సేవలను, విద్యార్థులకు అందించిన విజ్ఞాన పాఠాలను సంబంధించిన అందరికీ తెలియజేశారు. పదవి విరమణ తర్వాత ఆమె శేష జీవితం ఆరోగ్యకరంగా సుఖ సంతోషాలతో జీవించాలని పాఠశాల తరపున తెలియజేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ పాఠశాల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పదవీ విరమణశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది రవిశంకర్ అల్లాబక్షు, మహేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేగువీర ఆధ్వర్యంలో నెల్లూరుకు భారీగా తరలిన వైకాపా నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకాపా నేతలు జగనన్న నెల్లూరుకు భారీగా తరలి వెళ్లారు. మనుబోలు మండల వైస్ ఎంపీపీ,సర్వేపల్లి నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు, చేగువేరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆది నారాయణ అధ్యకతన దాదాపు 500 మంది జగనన్న అభిమానులు వైసిపి కార్యకర్తలు చేగువేరా సభ్యులు వెళ్లారు. ప్రశ్నించే గొంతు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అక్రమ కేసులు బనాయించి నెల్లూరు జిల్లా జైలులో 65 రోజులు నుంచి బెయిల్ రానివ్వకుండా కుయుక్తులు పన్నుతున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. కాకాణిని జిల్లా జైలులో పరామర్శించేందుకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా కాకాణి పూజితమ్మ ఆదేశాలు మేరకు బయలు దేరే సమయంలో కూటమి ప్రభుత్వ ఆంక్షలు విధించింది. గుంతలు మిట్టలు చెట్లు ముళ్ళ దాటుకుని వ్యయ ప్రయాసాలు ఓర్చి జిల్లా జైల్ ప్రాంగణం వద్దకు వైఎస్ జగన్మోహనరెడ్డికి స్వాగతం పలుకుతారు. ఈ కార్యక్రమంలో జగనన్న, కాకాణి, వై సి పి అభిమానులు ముఖ్యంగా చేగువేరా ఫౌండేషన్ సభ్యులు జై జగన్ జై కాకాణి నినాదాలతో దద్దరిల్లింది.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణాకేంద్రాన్ని సందర్శించిన నిర్మాలా దేవి

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు పట్టణంలోని పాత మండల పరిషత్ భవనంలో జరుగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్మలాదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కాలంలో ప్రతిరోజు నాలుగు గంటలు, కనీసం 75శాతం అటెండెన్స్ కలిగి ఉండాలన్నారు. శిక్షణ అనంతరం సర్టి ఫికెట్ మంజూరు చేస్తారని తెలిపారు. దీని ద్వారా బ్యాంకు రుణ సదుపాయం కలుగుతుందని సూచించారు.కుట్టు నేర్చుకోవడం వలన పలు కంపెనీల లో ఉద్యోగవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో దసరాదరామి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, బీసీ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ 1 పోస్ట్‌లను స్కూల్ అసి స్టెంట్‌ల నియామకాన్ని వ్యతిరేకిస్తున్నాం-ఎంటిప

విశాలాంధ్ర -రాపూరు : విద్యాశాఖలో వింతపోకడలు ఎక్కుఔతున్నాయి, గజెటెడ్ హెూదా కలిగిన ఎంఈఓ 1 పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లకు ఇవ్వడం, గేజెటెడ్ హెడమాస్టర్ పో స్ట్ స్థాయిని తగ్గించడంగా మహాజన టీచర్స్ అసోసియేషన్ భావిస్తుంది. అసలు డీయస్సీ ద్వారా ఎంపిక కాబడ్డ టీచర్లు గవర్నమెంట్ టీచర్లుగా ఎలా పరిగణించబడుతారో దేవ లోక రహస్యంగా ఉందని, సీనియర్ ఎంఈఓ 2లను పక్కన బెట్టి,స్కూల్ అసిస్టెంట్ ల ద్వారా పాలన చేయా లనుకోవడం విద్యారంగాన్ని వెనుక కు తీసుకెళ్లే ధోరణి కనిపిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డా.మస్తాన్ మాదిగ తెలిపారు.విద్యారంగంలో ఏకీకృత సర్వీస్ పరిష్కారం అయ్యేంతవ రకు అడహాక్ ప్రాతిపదికన ఎంఈఓ 1 పోస్టులను గవర్నమెంట్, జిల్లా పరిషత్ అనే తేడా లేకుండా సీనియర్ హెడ్ మాస్టర్‌లచే భర్తీ చెయ్యాలని ఎంటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య మాదిగ డిమాండ్ చేశారు.అసంబంధ్ధంగా నియమించిన ఎంఈఓ 1గా నియమించిన గవర్నమెంట్ స్కూల్ అసిస్టెంట్‌లను వెనుకకు పంపి, ఉమ్మడి సర్వీస్ ప్రాతిపదికన ఆపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రాజ రాజేశ్వరి అమ్మవారి మహాకుంభాభిషేకంలో విపిఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ పరిధిలో వెలిసిన శక్తి స్వరూపిణీ, శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభ పునఃస్థాపన, మహా కుంభాభిషేక మహోత్సవంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ స్థాపనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ధ్వజస్తంభనస్థాపన నవగ్రహ మండప నిర్మాణం మహా కుంభాభిషేకం సందర్భంగా ఉదయంఅమ్మవారినిదర్శించుకున్నవారు.. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగంలో పాల్గొన్నారు. అమ్మావారి ఆలయ శిఖరంపైకి ఎక్కి కుంభాభిషేకం జరిగే ప్రాంతాన్ని దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన నవగ్రహ మండపాన్ని పరిశీలించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ శక్తి స్వరూపిణీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, నవగ్రహ మండప పునఃస్థాపన, కుంభాభిషేక మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారు శక్తి స్వరూపిణి అని, కోర్కెలు తీర్చే కల్పవల్లి అని చెప్పారు. ఈ పవిత్రమైన రోజు ప్రతి భక్తునికి అమ్మవారి అనుగ్రహం, దయ కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అమ్మవారిని దర్శించుకుంటే మనకు కేవలం ఆశీస్సులు మాత్రమే కాదు.. మంచి బుద్ధిని అమ్మవారు ప్రసాదిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకి,లోకేష్‌కి, పవన్ కల్యాణ్‌కి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

ప్రైవేటు బస్సు లారీ ఢీకొని బస్సు డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-కావలి : విజయవాడకు చెందిన కోదాటి రాజు చలసాని ట్రావెల్స్ డ్రైవర్గా పనిచేస్తున్నట్లు, భార్య సంధ్య , ముగ్గురు పిల్లలు సంతానమైనట్లు,నిన్నటి రోజు సాయంత్రం 4:45 గంటలకు ఏలూరు నుండి బెంగళూరుకు ఏపీ 39 యూ 2999 నంబర్ గల ట్రావెల్స్ బస్సులో డ్రైవింగ్ చేస్తూ బయలుదేరి బెంగళూరుకు పోతుండగా మార్గమధ్యలో కావలి మండలం, అడవిరాజుపాలెం దాటిన తర్వాత ర్ కె డాబా దాటిన తర్వాత పెట్రోల్ బంకు సమీపంలో న్ హెచ్ 16 పై 23.50 గంటల సమయంలో ముందు పోతున్న లారీని దాని డ్రైవరు సడన్ గా స్లో చేయగా కుడివైపు మరో లారీ పోతుండగా బస్సు డ్రైవర్ రాజు ఎడమ వైపుకు కట్ చేయగా బస్సుడ్రైవర్ సదరు ముందు పోతున్న టిన్ 12 బీడీ 6111 లారీ వెనక బాగాన గుద్దుకొని స్టీరింగ్‌కు సీటుకు మధ్యలో ఇరుక్కుపోయి బలమైన దెబ్బలు తగిలి చనిపోయినట్లు, మృతుడు భార్య అయిన సంధ్య కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సిఐ జి.రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన్నవ విజయ కుమారి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు స్కాలర్షిప్ వితరణ

విశాలాంధ్ర-కావలి : తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర సతీమణి స్వర్గీయ మన్నవ విజయ కుమారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం గురువారం కావలి వెంగళరావు నగర్‌లోని వారి స్వగ్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం మన్నవ విజయ కుమారి జ్ఞాపకార్థం 12 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున మొత్తం 60 వేల రూపాయల స్కాలర్షిప్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, కమ్మవారి సేవా సంఘం బాధ్యులు గడ్డం శ్రీనివాసులు నాయుడు, ప్రొఫెసర్ ఏవి నాయుడు, మన్నవ రవిచంద్ర సోదరుడు స్వర్గీయ మన్నవ చంద్రమౌళి తనయుడు మన్నవ యశ్వంత్ చౌదరి ల చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు టిడిపి నాయకులు కార్యకర్తలు మన్నవ రవిచంద్ర అభిమానులు పాల్గొని మన్నవ విజయ కుమారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకోవాలి:లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : సమాజంలో మానవ అక్రమ రవాణా చర్యలపై పటిష్టమైన చర్యలు తీసుకొని ఈ చట్టమును పటిష్టంగా అమలు చేయాలని కావలి లోక్ అదాల సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం స్ఫూర్తితో మహిళలు చిన్నారులు ప్రమాదంలో ఉన్నప్పుడు 1098 మరియు 181 అదే విధంగా 112 లాంటి హెల్ప్ లైన్ సహాయంతో రక్షణ పొందాలని కోరినారు సమాజంలో ఎవరైనా ప్రలోభాలకు గురిచేసి బాలికలను అక్రమ రవాణాకు పాల్పడితే అలాంటి వారిపై శిక్షలు జరిమానాలు ఉంటాయని తెలిపినారు ప్రజలు పౌర సంస్థలు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం స్ఫూర్తితో మహిళా చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కోరినారు ప్రజా ప్రతినిధులు అధికారులు పౌర సంస్థలు నిరంతరం ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేయాలని కోరారు.

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా పిడూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు ములుగు వెంకట సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం ఆయన భార్య సునందమ్మ, కుమారుడు మురళీధర్, అరుణ దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన బిసి కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో జరుగుతున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని గురువారం బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.నిర్మలాదేవి పరిశీలించారు. టైలరింగ్ శిక్షణ పొందుతున్న లబ్ధిదారులకు తగు సలహాలు సూచనలు ఇచ్చినారు. టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు స్వయం ఉపాధి పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలువాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి భవాని, బీసీ కార్పొరేషన్ సీనియర్ సహాయకులు అలేఖ్య మండల పరిషత్ సీనియర్ సహాయకులు. మలిశెట్టి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన తొలి అడుగు విజయవంతం చేసిన దిలీప్ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని 20,24వ వార్డులకు సంబంధించి 88,89,90 బూత్ లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి,క్లస్టర్ కో ఇన్చార్జి అమరాయాదిగిరిల ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్ల సహకారంతో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దిలీప్ కుమార్ రాయపాటిని సత్కరించారు.ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ అధికారం వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి వచ్చిన పథకాలు వివరించామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అద్భుత పాలనతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సహకారంతో పూర్తి చేశామని తెలిపారు.

కూటమి సుపరిపాలనలో ప్రజలు సంతోషదాయకం -ఎంఎల్ఏ కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారని వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో జీవం కోల్పోయిన అన్ని శాఖల ప్రజలు, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ సంవత్సర కాలంలోనే సంతోషంగా ఉన్నారని వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. సూపరిపాలనలో తొలి అడుగుకార్య క్రమం రాపూరు మండలం లోని పంగిలి గ్రామపంచాయితీలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలలో ఏ ఒక్క వైసీపీ ఎమ్మెల్యే గ్రామాలలోకి వచ్చి మాట్లాడిన దాఖలాలు లేవని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఒకరికే తల్లికి వందనంఇవ్వగా, కూటమి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానిదని తెలిపారు. గత ప్రభుత్వం రుణాలను అన్ని బ్యాం కుల నుండి తీస్కొని రాష్ట్రం మీద రుణ భారం వెయ్యగా, కేంద్ర ప్రభు త్వం తో సత్సంబంధాలతో నిధులను తీస్కొని వచ్చి అభివృద్ధి పదాన ముఖ్యమంత్రి నడిపిస్తున్నాడని తెలియచేసారు. వైసీపీ ప్రభుత్వం కక్ష పూరితంగా కొన్ని కంపెనీలను తరిమేశారన్నారు. ఆ కంపె నీలు ఉండుంటే నిరుద్యోగు లకు మరింత మెండుగా ఉపాది అవకాశాలు ఉండేవని తెలిపారు. అభివృద్ధి విషయంలో పంగిలి పంచాయితీలో రూ.12.92 కోట్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు పెరగడం వైసీపీ నాయకులకు జీర్ణించక విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు జెన్ని రమణయ్య, మండల అధ్య క్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల టీడీపీ యువ నాయకులు చెన్ను అశోక్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్,నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, మూరం రెడ్డి మధు సూధనరెడ్డి, పచ్చిగళ్ళరత్నం, జనసేన మండల వీర మహిళా అధ్యక్షురాలు కొండా పురం కస్తూరి స్తూరి,సామజిక ఆరో గ్య కేంద్రం డైరెక్టర్ వేణు గోపాల్ నాయకులు, చింత గుంట రాజ,రాజా, కన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పర్యటన సందర్భంగా హైవేపై వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-మనుబోలు:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందర్భంగా నెల్లూరు పర్యటనపై హైవేపై వాహనాలను ఎస్సై శివ రాకేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఇన్చార్జి ఎస్పి దామోదర్ రావు ఆదేశాల మేరకు, సీఐ శివరామకృష్ణారెడ్డి సూచనల మేరకు మనుబోలు మండలంలోని వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద కృష్ణపట్నం పోర్టు రోడ్డు వద్ద ఎస్సై శివ రాకేష్ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి గురువారం తెల్లవారుజామునుంచే వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించారు. జగన్ పర్యటనకు నెల్లూరుకు రానున్నారు. నేపథ్యంలో ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు ఎవరు వెళ్లకుండా తనిఖీలు చేపట్టారు.ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరి రక్షణలో భాగంగా ర్యాలీలు చేయడం ప్రజలను కించపరిచేలా రెచ్చ గొట్టేలా ప్రకటన చేయడం నిషిద్ధమన్నారు.జగన్ పర్యటనలో పాల్గొ నేందుకు ఎవరికీ అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపాలు, కానిస్టేబుళ్లు: భాస్కర్ రావు, రబ్బాని, వేణు, శివకుమార్, హోంగార్డులు శ్రీకాంత్, ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని అణచివేసే కుట్ర విరమించుకోండి-సీపీఐ బూసి సురేష్ బాబు

అర్ధ రాత్రి గిరిజనుల మహిళలపై పోలీస్‌ల తీరు సరి కాదు

మన్నేటి కోటలో కూడా అర్ధరాత్రి ఎస్ఐ హల్చల్

విశాలాంధ్ర - ఉలవపాడు :కరేడు రైతుల ఉద్యమాన్ని అణిచివేసి బలవంతంగా భూములు లాక్కునే పనిలో భాగంగా గిరిజన మహిళల పై అక్రమంగా కేసులు బనాయించి వారిని జైలుకు పంపి ఉద్యమాన్నీ అణిచివేసేందుకు కుట్రలు పన్నుతున్నారు అని అది సరైన పద్ధతి కాదు అని విమర్శించారు. జైలు నుండి బైలు పై వచ్చిన గిరిజన మహిళలు ను కరేడు ర్యాంపు నుండి రామకృష్ణ పురం వరకు ర్యాలీ గా తీసుకొని పోయిన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు పోలీస్ ల తీరు పై అనుమానం వ్యక్తం చేశారు,ఇంత రాద్ధాంతం జరిగి అమాయకుల పై కేసులు కట్టిన పోలీస్ లు మళ్ళీ మన్నేటికోట లో పురుషులు ఎవరు లేని సమయంలో నాగమణి అనే మహిళ ఇంట్లో కి అకారణంగా వెళ్లి పోలీస్ లు దుర్భస లు ఆడి ఇష్టానుసారంగా మాట్లాడారు అని ఆన్లైన్ ద్వారా ఎస్ పి కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.మహిళలు అంటే ఇంత చులకన భావం కలిగిన పోలీసులు తీరు సరైనది కాదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏ ఐ వై ఫ్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు పట్టణం నివాసులు కీ శే కె.రాములు 31వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ,కోడల్లు నెల్లూరులో నివాసం ఉంటున్న కె.శ్రీనివాసరావు-ఎన్ సి లలిత దంపతులు, మరియు డిల్లీలో నివాసం ఉంటున్న కె.కనకారావు-విజయలక్ష్మి దంపతుల నేడు కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలో 30 కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు , షేక్ ఖాధర్ బాషా ,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో ఉంటూ జీవిస్తున్నారని తెలిపారు.ప్రస్తుత శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వీరి పరిస్థితిని గుర్తించి అందరికీ గృహాలను నిర్మిస్తూ ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఇల్లు నిర్మిస్తున్న సందర్భంగా గిరిజనులంతా తమ పూరి గుడిసెలన పడేసి రోడ్డు మీద నివసిస్తున్న సందర్భంగా పిల్లలకు దోమలు కుట్టకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో నేడు కీ శే కె.రాములు జ్ఞాపకార్థంగా 30 కుటుంబాలకు దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు అందజేసిన దాతలు కె శ్రీనివాసరావు - యన్‌సి లలిత,కె.కనకారావు- విజయలక్ష్మి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు వారి తండ్రి కర్రి.రాములు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ ఎ.ప్రసూన మృతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైద్య, ఆరోగ్య శాఖలో అనేక సంవత్సరాలుగా మెడికల్ ఆఫీసర్‌గా జిల్లా మలేరియా ఆఫీసర్గా సేవలందించి చెన్నూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీ సర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ఎ ప్రసూన అర్ధరాత్రి ఇంటి వద్ద అనా రోగ్య కారణాలతో మరణించారు. డాక్టర్ ప్రసూన కుటుంబ సభ్యులకు దూరం కావడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఏపీ హంస జిల్లా అధ్యక్షు చేజర్ల సుధాకర్ రావు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఏపీ హంస జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్, గౌరవాధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు,డాక్టర్ డేనియల్,డాక్టర్ హరాఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మజురుల్లా, గౌస్‌బాషా అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.

టిడిపి అభ్యర్థిగా కామేశ్వరమ్మ 2సెట్లతో నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-విడవలూరు :ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కామాక్షి నగర్ కు చెందిన కామేశ్వరి గురువారం రెండు సెట్లు నామినేషన్ ఎలక్షన్ అధికారికి ఎలక్షన్ మోహన్రావుకు అందజేశారు కామేశ్వరమ్మ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చేశారు. ఆమె వెంట టిడిపి నాయకులు ఉన్నారు అదేవిధంగా మరో మహిళ కూడా ఎంపీటీసీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలు చేశారు.

సిపిఐ సభ్యత్వం నుండి షేక్ హుస్సేన్ సస్పెండ్

విశాలాంధ్ర-కందుకూరు : స్థానిక కోటారెడ్డి భవన్ సిపిఐ ఆఫీసులో పార్టీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ జులై 25 వ తేదీ జరిగిన పార్టీ నియోజకవర్గ మహాసభలో షేక్ హుస్సేన్ అనే వ్యక్తిని పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు గురించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ, సమాచార హక్కు చట్టంతో ఆర్థిక దోపిడీలకు పాల్పడుతూ, పార్టీ నిబంధన వలికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎస్కే హుస్సేన్ ను పార్టీ కార్యవర్గ నుండి తొలగించారు. అప్పటి నుండి స్థానిక పార్టీ నాయకత్వం పైన కూడా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ అసభ్యకర పోస్టులు చేస్తుండడంతో అతనిని పార్టీ సభ్యత్వం నుండి తొలగించినట్లు ఆయన తెలియజేశారు. ఎస్కే హుస్సేన్ తండ్రి కామ్రేడ్ హుస్సేన్ పార్టీ నిబద్ధత గల వ్యక్తి. ఆయన ఉద్యోగరీత్యా భిలాయిలో ఉంటూ పార్టీ ట్రేడ్ యూనియన్‌లో పనిచేసి ఉద్యోగం విరమణ పొందారు. అనంతరం పార్టీ పట్ల నిబద్ధత విధేయత పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ హుస్సేన్. అటువంటి నిబద్ధత కలిగిన వ్యక్తికి జన్మించిన ఎస్కే హుస్సేన్ అనే వ్యక్తి ఆర్థిక అరచకాలు పాల్పడుతూ ఉద్యోగులే తన టార్గెట్గా సమాచార హక్కుతో లక్షల రూపాయలు దోచుకున్నాడన్నారు. పలుమార్లు పార్టీ దృష్టికి రావడంతో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పలుమార్లు అతనిని పార్టీ హెచ్చరించిన అతని వైఖరి మారకపోవడంతో పార్టీ నుండి తొలగిస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు డి.ఆదినారాయణ, కే.మురళి, నత్తరామారావు, ఎం లక్ష్మీనారాయణ, మాధవరావు, బి బాల బ్రహ్మాచారి, కే రామ్మూర్తి పాల్గొన్నారు.

షేక్ హుస్సేన్ సిపిఐకి రాజీనామా

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కౌన్సిల్ కు, ప్రాథమిక సభ్యత్వానికి షేక్ హుస్సేన్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మంగళవారం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణకు పంపారు. 1998 నుంచి కందుకూరు పార్టీలో చురుకుగా పాల్గొన్నాను. కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నాను. ఆర్టీసీ సార్వత్రిక సమ్మెలో పాల్గొని అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపాను. బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో పాల్గొన్నాను. వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో అరెస్టయ్యాము. సారాయి ఉద్యమంలో అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపాను. మాది పార్టీ కుటుంబం. మా నాన్న భిలాయిలో ఉద్యోగం చేస్తూ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ లో పనిచేస్తూ ఉద్యోగాన్ని సైతం తృణపాయంగా వదిలేశాడు. ఇటీవల కందుకూరులో జరిగిన నియోజకవర్గ మహాసభలలో నిన్న పార్టీలో చేరిన అనామకులని, కమ్యూనిస్టు పార్టీ అంటే అర్థం తెలియని వారిని, కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టీ.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332